క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో హోమాలు



కొడవలూరు: స్థానిక దళితవాడలో కొలువైన ప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారామ, లక్ష్మణ, హనుమత్ మూలమంత్ర హోమాలను వేడుకగా మంగళవారం నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.

పశువైద్యాధికారికి సన్మానం



సైదాపురం: మండల పశువైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ బొద్ద ప్రసాద్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పశువైద్యశాల సిబ్బంది మంగళవారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన సేవలను సిబ్బంది కొనియాడారు. రాపూరు మండలం పెనుబర్తి పశువైద్యశాలకు ప్రసాద్ బదిలీ అయ్యారు.

18న కలప వేలం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు పట్టణంలో పాత ఎంపీడీఓ కార్యాలయ భవనాన్ని ఇటీవల కూల్చివేసినందున అందుకు సంబంధించిన కలపను ఈనెల 18న ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జి ఎంపీడీఓ డేవిడ్ మంగళవారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలం పాడుకున్న వారు 48 గంటల్లోగా పూర్తి మొత్తం చెల్లించాలన్నారు.

డయల్ యువర్ డీఎం - 1 నేడు

నెల్లూరు సిటీ: డయల్ యువర్ డీఎం - 1 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నామని మేనేజర్ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 99592 25642 నంబర్‌కు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల్లోపు ఫోన్ చేసి సూచనలను తెలియజేయాలని కోరారు.

పురస్కారాల ప్రదానం నేడు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను బుధవారం అందజేయనున్నామని కన్వీనర్ బుధవరపు బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైపాడు రోడ్డులోని దొనెపర్తి గిరిప్రసాద్ కల్యాణ మండపంలో కార్యక్రమం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభంకానుందని చెప్పారు.

కీటక జనిత వ్యాధుల నివారణకు కృషి

నెల్లూరు(అర్బన్): జిల్లాలో కీటక జనిత వ్యాధుల నివారణకు వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై నగరంలోని వైద్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని సబ్ యూనియన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. డెంగీ, మలేరియా, చికున్‌గన్యా కేసులు నమోదైన ప్రాంతాల్లో ఫీవర్, లార్వా సర్వేలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మురుగునీటిలో దోమలు ఉత్పత్తి కాకుండా ఆయిల్‌బాల్స్‌తో పాటు గంబూసియా చేపలను వదలాలని కోరారు. మలాథియాన్‌ను స్ప్రే చేయాలని పేర్కొన్నారు. మలేరియా సహాయాధికారి నాగార్జునరావు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై ఆత్మారాముడు



సంగం: మండలంలోని అన్నారెడ్డిపాళెంలో ఆత్మారామస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సుందరంగా అలంకరించిన రథంపై స్వామివారిని ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

సైదాపురం: మండల కేంద్రమైన సైదాపురంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఓ స్థలం విషయమై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈక్రమంలో మంగళవారం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ శివకుమార్, ఎస్సై క్రాంతికుమార్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఇరువర్గాల వారు స్థలానికి సంబంధించి అధికారులకు వివరించారు.

సాగునీటి కష్టాలు తీరేదెన్నడో..!

- ధ్వంసమైన తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ తూములు
- చెరువుల్లో నీటిని నింపేందుకు ఏటా ఇబ్బందులే..
- 600 ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం



తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ నుంచి రేవూరివారి చెరువుకు నీటిని మళ్లించే ప్రాంతంలో లేని తూములు

వెంకటాచలం: మండలంలోని తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ నుంచి చెరువుల్లో సోమశిల జలాలను నింపాలంటే రైతులు ఏటా నానా కష్టాలు పడుతున్నారు. కెనాల్ నుంచి చెరువులకు నీటిని మళ్లించే ప్రాంతాల్లో ఏళ్ల క్రితం నిర్మించిన తూములు ధ్వంసమైనా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాలు కురిస్తే రైతులు పంటలు పండించుకుంటారు. వర్షాలు సక్రమంగా కురవకపోతే 600 ఎకరాలకు పైగా సాగు ప్రశ్నార్థకమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక బస్తాలు అడ్డం వేసి..

మండల పరిధిలో కనుపూరు కాలువకు తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ ఉంది. తిక్కవరప్పాడు పరిధిలోని కోన చెరువు, రేవూరి వారి చెరువు, రాగలగుంట చెరువులకు సోమశిల జలాలను తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ ద్వారా నింపాల్సి ఉంది. అయితే సంవత్సరాల క్రితం నిర్మించిన తూములు ధ్వంసమైపోవడంతో రైతులు ఇసుక బస్తాలు అడ్డం వేసి చెరువులకు నీటిని మళ్లిస్తున్నారు. ఇసుక బస్తాలు వేసి చెరువులకు నీటిని నింపాలంటే రైతులకు కష్టంతో కూడిన పనిగా మారింది. ధ్వంసమైన తూములను నిర్మించి చెరువులకు సజావుగా నీటిని నింపాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో వర్షాలు పడుతుండటంతో శ్రమ లేకుండా చెరువులు నిండిపోతున్నాయి.

సాగుకు కష్టం

వర్షాలు పడకపోతే తిక్కవరప్పాడు గ్రామంలో రైతులు సోమశిల జలాలపై పూర్తిగా ఆధారపడాల్సి వస్తుంది. జలాలు చెరువుల్లోకి రావాలంటే తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ తప్ప మరో మార్గం లేదు. అయితే కెనాల్ నుంచి చెరువులకు నీరు విడుదల చేసే ప్రాంతాల్లో తూముల నిర్మాణం, చెక్కల ఏర్పాటు లేకపోవడంతో రైతులు ప్రతి ఏడాది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు దఫాలు ఈ విషయమై ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసమైన తూములను మళ్లీ నిర్మించి, చెక్కలు ఏర్పాటు చేస్తే అన్ని చెరువులకు సజావుగా నీరు చేరుతుందని చెబుతున్నారు. తూముల నిర్మాణం చేపట్టకపోతే 600 ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకమవుతుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నదాతలు కోరుతున్నారు.



రాగలగుంట చెరువు వద్ద తూముల ధ్వంసం

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

- వైస్ ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి

పొదలకూరు: రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సర్పంచ్‌లు, సచివాలయ సెక్రటరీలు ముందస్తు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ కె.సుబ్బరాయుడు అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పారిశుధ్య పనులను చేపట్టాల్సిందిగా సూచించారు. మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, హ్యాండ్ పంప్‌లు రిపేర్లకు గురై ఉంటే సర్పంచ్‌లు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. ఏఓ వాసు మాట్లాడుతూ మండలంలో 15 వేల మంది అన్నదాత సుఖీభవ పథకానికి ఎంపిక య్యారన్నారు. అయితే ఇందులో వెయ్యి మంది పేర్లు వివిధ సాంకేతిక కారణాలతో హోల్డ్‌లో ఉంచడం జరిగిందన్నారు. వెంటనే పొదలకూరు బిట్ - 4 ఎంపీటీసీ సభ్యుడు జి.శ్రీనివాసులు మాట్లాడుతూ హోల్డ్‌లో ఉన్న పేర్లను సచివాలయాల్లో పబ్లిష్ చేస్తే సంబంధిత రైతులు సాంకేతిక సమస్యలను సరిచేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ డీవీ నరసింహులు, మరో వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు. యథావిధిగా ఈ సమావేశానికి కూడా కొందరు మండల స్థాయి అధికారులు గైర్హాజరయ్యారు. వారికి నోటీసులు పంపాల్సిందిగా సభ్యులు ఎంపీడీఓకు సూచించారు.

గంగపట్నంలో భక్తుల కోలాహలం



కల్యాణోత్సవానికి ముస్తాబైన ఆలయం

ఇందుకూరుపేట: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గంగపట్నంలో నిర్వహించనున్న చాముండేశ్వరిదేవి అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు గానూ భక్తులు పెద్ద సంఖ్యలో మంగళవారం విచ్చేశారు. అమ్మవారికి పూలంగి సేవను నిర్వహించారు. ఉభయకర్తలుగా ప్రవాస భారతీయులు వెంకటనాగసందీప్, సింధూ దంపతులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నూతలపాటి అనిల్‌శర్మ, మాచవోలు రామకృష్ణ, ముప్పిరాల కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సర్వం సిద్ధం

చాముండేశ్వరిదేవి, త్రికూలేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం తెల్లవారుజామున నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఈఓ తాతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై నాగార్జున్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.



భారీగా భక్తులు

పొణకా కనకమ్మ జయంతి



ఇందుకూరుపేట: మండలంలోని పల్లిపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ స్థలదాత పొణకా కనకమ్మ జయంతి వేడుకలను ఆశ్రమంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల, రాయసం దామోదర్, గణేశం సుమంత్‌రెడ్డి, అల్లాబక్షు, వేణురెడ్డి, బీజేపీ నేత దువ్వూరు రామ్మోహన్‌రెడ్డి, మేనేజర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు

పొదలకూరు: పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న శ్రీవీర అభయాంజనేయస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా యాదవ సేవా సంఘం వ్యవహరించారు. హనుమజ్జయంతి తర్వాత వచ్చే ప్రతి మంగళవారం రోజున సామాజికవర్గాల వారీగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ జరిగింది.

రెవెన్యూ సిబ్బంది బదిలీ

కలువాయి(సైదాపురం): కలువాయి మండలం రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు బదిలీపై వెళ్లారు. ఆర్ఐగా పనిచేస్తున్న ఐ.సుధీర్‌ను ముత్తుకూరు మండలానికి, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తిరుమలరావు ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

ముగిసిన కిశోరి వికాస కార్యక్రమం

ఇందుకూరుపేట: పిల్లల భవిష్యత్తుకు కిశోరి వికాస కార్యక్రమం మంచి పునాది వేస్తోందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల పేర్కొన్నారు. మండలంలోని కొరుటూరులో మంగళవారం నిర్వహించిన కిశోరి వికాస ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వేసవి సెలవుల నేపథ్యంలో దీన్ని నిర్వహించామని వివరించారు.



స్త్రీనిధి రుణాల రికవరీపై సమీక్ష

కలువాయి(సైదాపురం): స్త్రీనిధి రుణాలను త్వరితగతిన రికవరీ చేయాలని స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య తెలిపారు. కలువాయిలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం సంఘబంధ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా మహిళల పిల్లలకు ఎన్టీఆర్ విద్యాసంకల్పంతో కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించనున్నట్లు తెలిపారు. రూ.35 పైసలు వడ్డీతో సెర్ప్ పరిధిలో స్త్రీనిధి బ్యాంక్ రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రవి, వీఓఏలు, సీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏజీఎం కామాక్షయ్య

కార్పొరేషన్ కార్యాలయ ఎదుట ధర్నా

నెల్లూరు(బారకాసు): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా మున్సిపల్ కార్మికుల సమస్యలకు పరిష్కారం లభించలేదని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు ఆరోపించారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయ ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పెంచలనరసయ్య మాట్లాడారు. నెల్లూరు కార్పొరేషన్లో 93 మంది కార్మికులను అర్ధాంతరంగా తొలగించారని ఆరోపించారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం కమిషనర్ నందన్, మేయర్ స్రవంతికి సమ్మె నోటీస్‌ను అందజేశారు. నేతలు కొండా ప్రసాద్, శివాజీ, కృష్ణమూర్తి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు శ్రీనివాసులు, సునీల్, దేశమూర్తి, లోకేశ్, వజ్రమ్మ, భారతి, మారుతి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక అంగళ్ల ఏర్పాటుకు వేలంపాట

దుత్తలూరు: నర్రవాడలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తాత్కాలిక అంగళ్ల ఏర్పాటుకు మంగళవారం బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు అంగళ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థానిక సచివాలయంలో సర్పంచ్ ఇలారి నాగయ్య అధ్యక్షతన బహిరంగ వేలంపాటలు ఏర్పాటు చేయగా, ప్రొద్దుటూరుకు చెందిన పప్పు గోవింద్ రూ.2 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతరావు, డిప్యూటీ ఎంపీడీఓ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి మాధవ్ పాల్గొన్నారు.



వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

తల్లిని బాగా చూసుకోమన్నందుకు దాడి

నెల్లూరు సిటీ: తల్లిని బాగా చూసుకోవాలని సూచించిన సోదరుడితో పాటు అతని ఇద్దరి స్నేహితులపై దాడికి పాల్పడిన ఘటన సౌత్‌మోపూరులోని మొగళ్లపాళెం రోడ్డులో చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల మేరకు.. సైదాపురం మండలం కృష్ణారెడ్డిపల్లెకు చెందిన కుంచెం అంకయ్య కొత్తూరులోని వల్లూరమ్మకాలనీలో నివాసం ఉంటున్నారు. సొంతూళ్లోని తన సోదరుల వద్ద తల్లి ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమెను సక్రమంగా చూడటంలేదనే సమాచారంతో అంకయ్య తన స్నేహితులు హరి, శ్రీనుతో కలిసి అక్కడికి వెళ్లారు. సోదరులను మందలించి తిరిగెళ్లసాగారు. ఈ తరుణంలో పొదలకూరు రోడ్డు నుంచి మొగళ్లపాళెం వెళ్లే కూడలి వద్ద కారులో ఆగి ఉండగా, సోదరులు వచ్చి అంకయ్యతోపాటు హరి, శ్రీనుపై దాడికి పాల్పడ్డారు. గాయపడిన వారు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నంది వాహనసేవలో స్వామివారు



సంగం: మండలంలోని దువ్వూరు గ్రామంలో గంగాపార్వతి సమేత కోటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అర్ధరాత్రి నంది వాహనంపై స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



పొదలకూరు: విరువూరు సచివాలయంలో ప్రతిజ్ఞ



కొడవలూరు: నార్తురాజుపాళెం దళితవాడలో..



కొడవలూరు: గుండాలమ్మపాళెంలో..

పొదలకూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ ఆదినారాయణమ్మ కోరారు. మండలంలోని విరువూరు సచివాలయంలో చివరి 12వ సెషన్ కిశోరి వికాసం - వేసవి శిక్షణలో భాగంగా మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే తమకు సమాచారం అందజేయాల్సిందిగా సూచించారు. అనంతరం కిశోరి బాలికలు, తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఎస్‌కే రూప, హెల్త్ సూపర్‌వైజర్ నరసమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ యమున, ఏఎన్ఎం అరుణ, అంగన్‌వాడీ టీచర్లు మాధురి, అమరావతి, శ్రీలక్ష్మి, గాయత్రి, శీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

⇨ మండలంలోని మర్రిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరుగుతుంటే 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందజేయాల్సిందిగా సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ మోక్షలక్ష్మి, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు: బాల్య వివాహాలతో దుష్పరిణామాలు సంభవిస్తాయని, సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా వాటికి కళ్లెమేద్దామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పిలుపునిచ్చారు. బాల్య వివాహాలతో సంభవించే అనర్థాలపై మండలంలోని పలు కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పాతవంగల్లులో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, సర్పంచ్ బెజవాడ లక్ష్మీబాయి, మహిళా పోలీస్ రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

⇨ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగభూషణమ్మ సూచించారు. నార్తురాజుపాళెంలోని దళితవాడలో కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయమ్మ, హెల్పర్ శ్రావణి, ఆశ కార్యకర్తలు సరళ, శోభ పాల్గొన్నారు.

⇨ గుండాలమ్మపాళెంలోని గిరిజన కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు హైమావతి, మమత, సంపూర్ణ, శ్రావణి, రేణుక పాల్గొన్నారు.

విడవలూరు: జాన్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి బాలికల వికాస కార్యక్రమాన్ని విడవలూరు ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సుమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఏఎన్ఎం సుమతి, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవసేన, ఆదిలక్ష్మి, లావణ్య, బుజ్జమ్మ, నిర్మల, శివజ్యోతి, సుబ్బమ్మ, లక్ష్మి, సంపూర్ణ, రజని తదితరులు పాల్గొన్నారు.



విడవలూరులో..



పొదలకూరు : అంగన్‌వాడీ కేంద్రంలో..



కొడవలూరు: పాతవంగల్లులో..

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో హోమాలు



కొడవలూరు: స్థానిక దళితవాడలో కొలువైన ప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారామ, లక్ష్మణ, హనుమత్ మూలమంత్ర హోమాలను వేడుకగా మంగళవారం నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.

పశువైద్యాధికారికి సన్మానం



సైదాపురం: మండల పశువైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ బొడ్డ ప్రసాద్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పశువైద్యశాల సిబ్బంది మంగళవారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన సేవలను సిబ్బంది కొనియాడారు. రాపూరు మండలం పెనుబర్తి పశువైద్యశాలకు ప్రసాద్ బదిలీ అయ్యారు.

18న కలప వేలం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు పట్టణంలో పాత ఎంపీడీఓ కార్యాలయ భవనాన్ని ఇటీవల కూల్చివేసినందున అందుకు సంబంధించిన కలపను ఈనెల 18న ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జి ఎంపీడీఓ డేవిడ్ మంగళవారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలం పాడుకున్న వారు 48 గంటల్లోగా పూర్తి మొత్తం చెల్లించాలన్నారు.

డయల్ యువర్ డీఎం - 1 నేడు

నెల్లూరు సిటీ: డయల్ యువర్ డీఎం – 1 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నామని మేనేజర్ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 99592 25642 నంబర్‌కు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల్లోపు ఫోన్ చేసి సూచనలను తెలియజేయాలని కోరారు.

పురస్కారాల ప్రదానం నేడు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను బుధవారం అందజేయనున్నామని కన్వీనర్ బుధవరపు బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైపాడు రోడ్డులోని దోనెపర్తి గిరిప్రసాద్ కల్యాణ మండపంలో కార్యక్రమం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభంకానుందని చెప్పారు.

కీటక జనిత వ్యాధుల నివారణకు కృషి

నెల్లూరు(అర్బన్): జిల్లాలో కీటక జనిత వ్యాధుల నివారణకు వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై నగరంలోని వైద్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని సబ్ యూనియస్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. డెంగీ, మలేరియా, చికున్‌గన్యా కేసులు నమోదైన ప్రాంతాల్లో ఫీవర్, లార్వా సర్వేలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మురుగునీటిలో దోమలు ఉత్పత్తి కాకుండా ఆయిల్‌బాల్స్‌తో పాటు గంబూసియా చేపలను వదలాలని కోరారు. మలాథియాన్‌ను స్ప్రే చేయాలని పేర్కొన్నారు. మలేరియా సహాయాధికారి నాగార్జునరావు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై ఆత్మారాముడు



సంగం: మండలంలోని అన్నారెడ్డిపాళెంలో ఆత్మారామస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సుందరంగా అలంకరించిన రథంపై స్వామివారిని ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

సైదాపురం: మండల కేంద్రమైన సైదాపురంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఓ స్థలం విషయమై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈక్రమంలో మంగళవారం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ శివకుమార్, ఎస్సై క్రాంతికుమార్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఇరువర్గాల వారు స్థలానికి సంబంధించి అధికారులకు వివరించారు.

సాగునీటి కష్టాలు తీరేదెన్నడో..!

- ధ్వంసమైన తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ తూములు
- చెరువుల్లో నీటిని నింపేందుకు ఏటా ఇబ్బందులే..
- 600 ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం



తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ నుంచి రేవూరివారి చెరువుకు నీటిని మళ్లించే ప్రాంతంలో లేని తూములు

వెంకటాచలం: మండలంలోని తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ నుంచి చెరువుల్లో సోమశిల జలాలను నింపాలంటే రైతులు ఏటా నానా కష్టాలు పడుతున్నారు. కెనాల్ నుంచి చెరువులకు నీటిని మళ్లించే ప్రాంతాల్లో ఏళ్ల క్రితం నిర్మించిన తూములు ధ్వంసమైనా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాలు కురిస్తే రైతులు పంటలు పండించుకుంటారు. వర్షాలు సక్రమంగా కురవకపోతే 600 ఎకరాలకు పైగా సాగు ప్రశ్నార్థకమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక బస్తాలు అడ్డం వేసి..

మండల పరిధిలో కనుపూరు కాలువకు తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ ఉంది. తిక్కవరప్పాడు పరిధిలోని కోన చెరువు, రేవూరి వారి చెరువు, రాగలగుంట చెరువులకు సోమశిల జలాలను తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ ద్వారా నింపాల్సి ఉంది. అయితే సంవత్సరాల క్రితం నిర్మించిన తూములు ధ్వంసమైపోవడంతో రైతులు ఇసుక బస్తాలు అడ్డం వేసి చెరువులకు నీటిని మళ్లిస్తున్నారు. ఇసుక బస్తాలు వేసి చెరువులకు నీటిని నింపాలంటే రైతులకు కష్టంతో కూడిన పనిగా మారింది. ధ్వంసమైన తూములను నిర్మించి చెరువులకు సజావుగా నీటిని నింపాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో వర్షాలు పడుతుండటంతో శ్రమ లేకుండా చెరువులు నిండిపోతున్నాయి.

సాగుకు కష్టం

వర్షాలు పడకపోతే తిక్కవరప్పాడు గ్రామంలో రైతులు సోమశిల జలాలపై పూర్తిగా ఆధారపడాల్సి వస్తుంది. జలాలు చెరువుల్లోకి రావాలంటే తిక్కవరప్పాడు బ్రాంచ్ కెనాల్ తప్ప మరో మార్గం లేదు. అయితే కెనాల్ నుంచి చెరువులకు నీరు విడుదల చేసే ప్రాంతాల్లో తూముల నిర్మాణం, చెక్కల ఏర్పాటు లేకపోవడంతో రైతులు ప్రతి ఏడాది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు దఫాలు ఈ విషయమై ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసమైన తూములను మళ్లీ నిర్మించి, చెక్కలు ఏర్పాటు చేస్తే అన్ని చెరువులకు సజావుగా నీరు చేరుతుందని చెబుతున్నారు. తూముల నిర్మాణం చేపట్టకపోతే 600 ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకమవుతుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నదాతలు కోరుతున్నారు.



రాగలగుంట చెరువు వద్ద తూముల ధ్వంసం

పొణకా కనకమ్మ జయంతి



ఇందుకూరుపేట: మండలంలోని పల్లిపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ స్థలదాత పొణకా కనకమ్మ జయంతి వేడుకలను ఆశ్రమంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల, రాయసం దామోదర్, గణేశం సుమంత్‌రెడ్డి, అల్లాబక్షు, వేణురెడ్డి, బీజేపీ నేత దువ్వూరు రామ్మోహన్‌రెడ్డి, మేనేజర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు

పొదలకూరు: పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న శ్రీవీర అభయాంజనేయస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా యాదవ సేవా సంఘం వ్యవహరించారు. హనుమజ్జయంతి తర్వాత వచ్చే ప్రతి మంగళవారం రోజున సామాజికవర్గాల వారీగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ జరిగింది.

రెవెన్యూ సిబ్బంది బదిలీ

కలువాయి(సైదాపురం): కలువాయి మండలం రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు బదిలీపై వెళ్లారు. ఆర్ఐగా పనిచేస్తున్న ఐ.సుధీర్‌ను ముత్తుకూరు మండలానికి, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తిరుమలరావు ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

స్త్రీనిధి రుణాల రికవరీపై సమీక్ష



మాట్లాడుతున్న ఏజీఎం కామాక్షయ్య

కలువాయి(సైదాపురం): స్త్రీనిధి రుణాలను త్వరితగతిన రికవరీ చేయాలని స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య తెలిపారు. కలువాయిలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం సంఘబంధ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా మహిళల పిల్లలకు ఎన్టీఆర్ విద్యాసంకల్పంతో కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించనున్నట్లు తెలిపారు. రూ.35 పైసలు వడ్డీతో సెర్ప్ పరిధిలో స్త్రీనిధి బ్యాంక్ రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రవి, వీఓఏలు, సీసీలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయ ఎదుట ధర్నా

నెల్లూరు(బారకాసు): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా మున్సిపల్ కార్మికుల సమస్యలకు పరిష్కారం లభించలేదని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు ఆరోపించారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయ ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పెంచలనరసయ్య మాట్లాడారు. నెల్లూరు కార్పొరేషన్లో 93 మంది కార్మికులను అర్ధాంతరంగా తొలగించారని ఆరోపించారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం కమిషనర్ నందన్, మేయర్ స్రవంతికి సమ్మె నోటీసును అందజేశారు. నేతలు కొండా ప్రసాద్, శివాజీ, కృష్ణమూర్తి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు శ్రీనివాసులు, సునీల్, దేశమూర్తి, లోకేశ్, వజ్రమ్మ, భారతి, మారుతి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక అంగళ్ల ఏర్పాటుకు వేలంపాట



వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

దుత్తలూరు: నర్రవాడలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తాత్కాలిక అంగళ్ల ఏర్పాటుకు మంగళవారం బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు అంగళ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థానిక సచివాలయంలో సర్పంచ్ ఇలారి నాగయ్య అధ్యక్షతన బహిరంగ వేలంపాటలు ఏర్పాటు చేయగా, ప్రొద్దుటూరుకు చెందిన పప్పు గోవింద్ రూ.2 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతరావు, డిప్యూటీ ఎంపీడీఓ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి మాధవ్ పాల్గొన్నారు.

తల్లిని బాగా చూసుకోమన్నందుకు దాడి

నెల్లూరు సిటీ: తల్లిని బాగా చూసుకోవాలని సూచించిన సోదరుడితో పాటు అతని ఇద్దరి స్నేహితులపై దాడికి పాల్పడిన ఘటన సౌత్‌మోపూరులోని మొగళ్లపాళెం రోడ్డులో చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల మేరకు.. సైదాపురం మండలం కృష్ణారెడ్డిపల్లెకు చెందిన కుంచెం అంకయ్య కొత్తూరులోని వల్లూరమ్మకాలనీలో నివాసం ఉంటున్నారు. సొంతూళ్లోని తన సోదరుల వద్ద తల్లి ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమెను సక్రమంగా చూడటంలేదనే సమాచారంతో అంకయ్య తన స్నేహితులు హరి, శ్రీనుతో కలిసి అక్కడికి వెళ్లారు. సోదరులను మందలించి తిరిగెళ్లసాగారు. ఈ తరుణంలో పొదలకూరు రోడ్డు నుంచి మొగళ్లపాళెం వెళ్లే కూడలి వద్ద కారులో ఆగి ఉండగా, సోదరులు వచ్చి అంకయ్యతోపాటు హరి, శ్రీనుపై దాడికి పాల్పడ్డారు. గాయపడిన వారు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నంది వాహనసేవలో స్వామివారు



సంగం: మండలంలోని దువ్వూరు గ్రామంలో గంగాపార్వతి సమేత కోటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అర్ధరాత్రి నంది వాహనంపై స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

- వైస్ ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి

పొదలకూరు: రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సర్పంచ్‌లు, సచివాలయ సెక్రటరీలు ముందస్తు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ కె.సుబ్బరాయుడు అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పారిశుధ్య పనులను చేపట్టాల్సిందిగా సూచించారు. మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, హ్యాండ్ పంప్‌లు రిపేర్లకు గురై ఉంటే సర్పంచ్‌లు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. ఏఓ వాసు మాట్లాడుతూ మండలంలో 15 వేల మంది అన్నదాత సుఖీభవ పథకానికి ఎంపికయ్యారన్నారు. అయితే ఇందులో వెయ్యి మంది పేర్లు వివిధ సాంకేతిక కారణాలతో హోల్డ్‌లో ఉంచడం జరిగిందన్నారు. వెంటనే పొదలకూరు బిట్ - 4 ఎంపీటీసీ సభ్యుడు జి.శ్రీనివాసులు మాట్లాడుతూ హోల్డ్‌లో ఉన్న పేర్లను సచివాలయాల్లో పబ్లిష్ చేస్తే సంబంధిత రైతులు సాంకేతిక సమస్యలను సరిచేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ డీవీ నరసింహులు, మరో వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు. యథావిధిగా ఈ సమావేశానికి కూడా కొందరు మండల స్థాయి అధికారులు గైర్హాజరయ్యారు. వారికి నోటీసులు పంపాల్సిందిగా సభ్యులు ఎంపీడీఓకు సూచించారు.

గంగపట్నంలో భక్తుల కోలాహలం



కల్యాణోత్సవానికి ముస్తాబైన ఆలయం

ఇందుకూరుపేట: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గంగపట్నంలో నిర్వహించనున్న చాముండేశ్వరిదేవి అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు గానూ భక్తులు పెద్ద సంఖ్యలో మంగళవారం విచ్చేశారు. అమ్మవారికి పూలంగి సేవను నిర్వహించారు. ఉభయకర్తలుగా ప్రవాస భారతీయులు వెంకటనాగసందీప్, సింధూ దంపతులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నూతలపాటి అనిల్‌శర్మ, మాచవోలు రామకృష్ణ, ముప్పిరాల కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సర్వం సిద్ధం

చాముండేశ్వరిదేవి, త్రిశూలేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం తెల్లవారుజామున నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఈఓ తాతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై నాగార్జునరెడ్డి పర్యవేక్షిస్తున్నారు.



భారీగా భక్తులు

ముగిసిన కిశోరి వికాస కార్యక్రమం



ఇందుకూరుపేట: పిల్లల భవిష్యత్తుకు కిశోరి వికాస కార్యక్రమం మంచి పునాది వేస్తోందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల పేర్కొన్నారు. మండలంలోని కొరుటూరులో మంగళవారం నిర్వహించిన కిశోరి వికాస ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వేసవి సెలవుల నేపథ్యంలో దీన్ని నిర్వహించామని వివరించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



పొదలకూరు: విరువూరు సచివాలయంలో ప్రతిజ్ఞ



కొడవలూరు: నార్తురాజుపాళెం దళితవాడలో..



కొడవలూరు: గుండాలమ్మపాళెంలో..

పొదలకూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ ఆదినారాయణమ్మ కోరారు. మండలంలోని విరువూరు సచివాలయంలో చివరి 12వ సెషన్ కిశోరి వికాసం – వేసవి శిక్షణలో భాగంగా మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే తమకు సమాచారం అందజేయాల్సిందిగా సూచించారు. అనంతరం కిశోరి బాలికలు, తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఎస్‌కే రూప, హెల్త్ సూపర్‌వైజర్ నరసమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ యమున, ఏఎన్‌ఎం అరుణ, అంగన్‌వాడీ టీచర్లు మాధురి, అమరావతి, శ్రీలక్ష్మి, గాయత్రి, శీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

⇨ మండలంలోని మర్రిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరుగుతుంటే 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందజేయాల్సిందిగా సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ మోక్షలక్ష్మి, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు: బాల్య వివాహాలతో దుష్పరిణామాలు సంభవిస్తాయని, సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా వాటికి కళ్లెమేద్దామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పిలుపునిచ్చారు. బాల్య వివాహాలతో సంభవించే అనర్థాలపై మండలంలోని పలు కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పాతవంగల్లులో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, సర్పంచ్ బెజవాడ లక్ష్మీబాయి, మహిళా పోలీస్ రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

⇨ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగభూషణమ్మ సూచించారు. నార్తురాజుపాళెంలోని దళితవాడలో కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయమ్మ, హెల్పర్ శ్రావణి, ఆశ కార్యకర్తలు సరళ, శోభ పాల్గొన్నారు.

⇨ గుండాలమ్మపాళెంలోని గిరిజన కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్తలు హైమావతి, మమత, సంపూర్ణ, శ్రావణి, రేణుక పాల్గొన్నారు.

విడవలూరు: జాన్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి బాలికల వికాస కార్యక్రమాన్ని విడవలూరు ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సుమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఏఎన్‌ఎం సుమతి, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవసేన, ఆదిలక్ష్మి, లావణ్య, బుజ్జమ్మ, నిర్మల, శివజ్యోతి, సుబ్బమ్మ, లక్ష్మి, సంపూర్ణ, రజని తదితరులు పాల్గొన్నారు.



విడవలూరులో..



పొదలకూరు : అంగన్‌వాడీ కేంద్రంలో..



కొడవలూరు: పాతవంగల్లులో..